## నేటి నుండి నామినేషన్లు షురూ

**మర్కుక్, నవంబరు 26 (ప్రభాతవార్త):** మండలంలో 16 గ్రామపంచాయతీలకు గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని మండల అభివృద్ధి అధికారి విక్రమ్ తెలిపారు. గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా గురువారం నుంచి శనివారం వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సర్పంచ్, వార్డుమెంబర్ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ మండల పరిధిలో నాలుగు క్లస్టర్లలో రిటర్నింగ్ ఆఫీసర్లు తీసుకుంటారని తెలిపారు. క్లస్టర్-1 మర్కుక్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మర్కుక్, భవానందపూర్, గణేష్‌పల్లి, చేబర్తి, క్లస్టర్-2 పాములపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో పాములపర్తి, పాతూర్, ఇప్పలగూడెం, అంగడికిష్టాపూర్, క్లస్టర్-3 ఎర్రవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎర్రవల్లి, నర్సన్నపేట, వర్గరాకీపూర్, గంగాపూర్-యూసుఫ్‌ఖాన్‌పల్లి, క్లస్టర్-4 దామరకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో దామరకుంట, కర్కపట్ల, కాశిరెడ్డిపల్లి, శివారువెంకటాపూర్ గ్రామాల నుండి నామినేషన్లను దాఖలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**మెదక్, నవంబరు 26, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు, సూచనలు జారీచేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్‌లు, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టిపోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## పంచాయతి ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఎన్నికల ఏర్పాట్లపై సీపీ విజయ్‌కుమార్‌తో కలిసి నిర్వహించిన జిల్లా ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం 508 గ్రామ పంచాయతీలు, 4508 పోలింగ్ కేంద్రాలు ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనగుణంగా సిద్దంగా ఉన్నాయన్నారు. ఈనెల 27న మెదటి విడత, 30న రెండో విడత, డిసెంబరు 3న మూడో విడత నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ దాఖలుచేయడానికి అభ్యర్థితోపాటు కేవలం ముగ్గురికి అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల పరిశీలనకు సంబంధించి ఆర్డీఓలకు అప్పీలు చేయవచ్చునని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, సీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో జిల్లాలోని వైన్స్ షాపులు, బార్లు మూసి వేయాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ఉన్న వాల్‌రైటింగ్, ఫ్లెక్సీలు, పోస్టర్లు వెంటనే తొలిగించాలన్నారు. క్రిటికల్, నార్మల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పకడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య, సీపీఓ నాగేశ్వర్, జడ్పీ సీఈవో రమేష్, ఆర్డీఓలు, ఏసీపీలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలు : తహసీల్దార్

**కంది, నవంబరు 26, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేసుకునేందుకు కేంద్రాలను కేటాయించినట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 5 క్లస్టర్‌లను ఏర్పాటు చేశామని, క్లస్టర్ పరిధిలోని పంచాయతీలకు పోటీలు చేసే అభ్యర్థులు నామినేషన్‌లను క్లస్టర్ కేంద్రంలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కంది క్లస్టర్‌పరిధిలో కంది, చిమ్నాపూర్, తునికిల తండా, మక్తాలూర్, ఉత్తరపల్లి పంచాయతీలు ఉన్నాయని, ఆయా పంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులు కందిలోని రైతు వేదికలో తమ ధరఖాస్తులను అందచేయాల్సి ఉంటుందన్నారు. కాశీపూర్ క్లస్టర్‌లో కాశీపూర్, చెలాగూడెం, తోపుగొండ, చేర్యాల పంచాయతీలు ఉన్నాయని, ఆయా పంచాయతీలకు పోటీ చేసే అభ్యర్థులు కాశీపూర్ గ్రామ పంచాయతీ కేంద్రంలో ధరఖాస్తులు అందచేయాలన్నారు. జూల్‌కల్ క్లస్టర్ పరిధిలోని జూల్‌కల్, ఎద్దుమైలారం, ఇంద్రకరణ్ పంచాయతీ ఉన్నాయని, జూల్‌కల్ పంచాయతీ కేంద్రంలో ఆయా పంచాయతీలకు పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్‌లను అందచేయాలన్నారు. కవలంపేట క్లస్టర్‌లో కవలంపేట, మామిడిపల్లి, వడ్డెనగూడతండా, ఎర్దనూర్, ఎర్దనూర్‌తండా పంచాయతీలు ఉన్నాయని, ఆయాపంచాయతీలకు కవలంపేట కార్యాలయంలో నామినేషన్‌లను అందచేయాలన్నారు. చిద్రుప్ప క్లస్టర్ పరిధిలో చిద్రుప్ప, ఆరుట్ల, బేగంపేట, బ్యాతోల్ పంచాయతీల వారు చిద్రుప్ప పంచాయితీ కార్యాలయంలో అభ్యర్థులు నామినేషన్‌లను అందచేయాల్సి ఉంటుందని తహసీల్దార్ రవికుమార్ వివరించారు.

## గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

### నేటి నుంచి ప్రారంభమవుతున్న నామినేషన్ల ప్రక్రియ

**సదాశివపేట నవంబరు 26 ప్రభాతవార్త :** ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న పంచాయతీ ఎన్నికలు రానే వచ్చాయి. బీసీ రిజర్వేషన్ల గందరగోళంలో వాయిదాపడుతూ వస్తున్న ఎన్నికలు ఎట్టకేలకు ప్రారంభమవుతున్నాయి. పార్టీ తరపున పోటీ చేసే అవకాశం లేని ఆశావహులకు బుజ్జగించే ప్రయత్నంలో అధినాయకత్వం తలబాదుకుంటుంది. మొదటి విడతలో 27వ తేదీ గురువారం నుండి సదాశివపేట మండలంలోని 30 గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీచేసే అభ్యర్థులు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ వేయవచ్చని ఎన్నికల అధికారి కొండ లక్ష్మి అన్నారు. ఆత్మకూర్ బాబిల్గాం ఏటిగడ్డ సంఘం మాలపాడు ఎల్లారం పొట్టి పల్లి గ్రామాల అభ్యర్థులు ఆత్మకూరులోని గ్రామపంచాయతీ భవనంలో నామినేషన్ వేయాలని అలాగే వెల్టూర్, ముబారక్‌పూర్, ముబారక్‌పూర్.బి గ్రామాలవారు వెల్టూర్ గ్రామ పంచాయతీ ఆఫీస్‌లోను, ఆరూర్, మెలిగిరిపేట్, కోనాపూర్, అంకెనపల్లి, చందాపూర్, నాగులపల్లి గ్రామాల వారు ఆరూర్ గ్రామ పంచాయతీలోనూ, వెంకటాపూర్ నిజాంపూర్ కొల్కూర్, మాచిరెడ్డిపల్లి, శ్రీదాబాద్, ఎనికెపల్లి గ్రామాల వారు వెంకటాపూర్ పంచాయతీ ఆఫీస్‌లో మద్దికుంట, సూరారం తంగడపల్లి గ్రామాల అభ్యర్థులు మద్దికుంట పంచా యతీ భవనంలో పెద్దాపూర్ నందికంది నాగసాన్పల్లి గొల్లగూడెం గ్రామాల అభ్యర్థులు పెద్దాపూర్ గ్రామపంచాయతీ ఆఫీస్‌లో కంబాలపల్లి రేజింతల్ గ్రామాలఎన్నికల అధికారి అన్నారు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు ఇవ్వవలెనని ఎన్నికల అధికారి అన్నారు. మొత్తం 30 గ్రామ పంచాయతీల ఓటర్లలో పురుషులు 199 33, కాగా మహిళా ఓటర్లు 21083 ఉన్నారు. మద్దికుంట గ్రామ పంచాయతీ ఎస్టీకి రిజర్వేషన్ కాగ కంబాలపల్లి, ఏటిగడ్డ సంఘం, కొల్కూర్ పంచాయతీలు ఎస్సీ మహిళలకు, అంకెనపల్లి, వెల్టూర్, ఎన్కేపల్లి గ్రామపంచాయతీలు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ ఖరారు అయినవి. ఆరూర్, ఇస్రితబాద్, బాబిలిగాం నంది కంది నాగులపల్లి ఆత్మకూర్ , పెద్దపూర్ గ్రామపంచాయతీలు జనరల్ మహిళలకు గాను మాలపాడు ముబారక్పూర్ ఎల్లారం కోనాపూర్ చందాపూర్ రేజింతల్ నాగసానిపల్లి వెంకటాపూర్ గ్రామపంచాయతీలు జనరల్ కు రిజర్వేషన్ కల్పించబడినవి. అలాగే బీసీ మహిళలకు పొట్టి పల్లి నిజాంపూర్ గొల్లగూడెం గ్రామపంచాయతీలు కాగా బీసీ జనరల్‌కు సూరారం, మెలిగిరిపేట, మాచిరెడ్డిపల్లి ముబారక్(బి) గ్రామపంచాయతీలు రిజర్వేషన్ కాబడినదని ఎన్నికల అధికారి తెలిపారు.



గ్రామపంచాయతీ కార్యాలయం

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**మొదటి విడతలో 160 గ్రామపంచాయతీలలో...1402 వార్డు స్థానాలకు నామినేషన్లు**

**ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన..జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్**

**పాపన్నపేట, నవంబరు 26, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని మెదక్‌జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి పంచాయతీ కార్యాలయం, ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలన్నారు. అలాగే ఓటరు జాబితా ప్రదర్శించాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని, ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహారణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్‌లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

జిల్లాలో మొదటి విడతలో 160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్‌లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్‌ఓ, ఏఆర్‌ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్‌ఎస్‌టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్‌ఓ కార్యాలయాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాల ఎంపీడీఓ, తహసీల్దార్ ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త**

భారతరాజ్యాంగం అన్నిదేశాల రాజ్యాంగాల కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, జిల్లా ఎస్పీ పరితోష్‌పంకజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం భారతరాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడూ నూతనమైనది అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ వర్ణమార్పులుచేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణచట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభగల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్యలో మెలకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతోపాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయ నిపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయవిద్యా డిగ్రీతో సరిపెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

# ఇక పల్లెల్లో... పంచాయతీ సందడి....!!

**డిసెంబర్ 14న రామాయంపేట మండలంలో రెండో విడతలో ఎన్నికలు**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 26, ప్రభాతవార్త :** మండలంలో పంచాయతీ ఎన్నికల సందడితో గ్రామాలు మరోసారి రాజకీయ హోరెత్తుతున్నాయి. పంచాయతీల్లో పదవుల కోసం పెరుగుతున్న పోటీ నేపథ్యంలో, డిసెంబర్ 14న మండల వ్యాప్తంగా రెండో విడత ఓటింగ్ జరగనుంది. మండల పరిధిలోని 16 గ్రామపంచాయతీలకు, 138 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం 138 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఎన్నికల నిర్వాహకులు వెల్లడించారు.

### నామినేషన్ షెడ్యూల్ ఇలా...

ఈ నెల 30 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం, డిసెంబర్ 2 నామినేషన్ దాఖలకు చివరిరోజు, డిసెంబర్ 3-నామినేషన్ల పరిశీలన, పరిశీలన అనంతరం చెల్లుబాటైన అభ్యర్థుల జాబితా విడుదల, డిసెంబర్ 4 - అప్పీల్ చేసుకునే చివరి తేదీ, డిసెంబర్ 5 - అప్పీల్ తీర్పులు, తిరస్కరణలపై నిర్ణయం, డిసెంబర్ 6 - నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు, అదే రోజు - ఫైనల్ అభ్యర్థుల జాబితా ప్రకటింపు.

### 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్...

ఎన్నికల రోజు ప్రజల ఓటుహక్కు వినియోగానికి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరగనుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. లెక్కింపు పూర్తయ్యాక అదే రోజు ఫలితాలను అధికారులు ప్రకటించనున్నారు.




గ్రామ పంచాయతీ కార్యాలయం

### గ్రామాల్లో రాజకీయ చర్చ...

ఎన్నికల నగారా మోగడంతో గ్రామాలు రాజకీయ చర్చలతో కిక్కిరిసిపోతుండగా, అభ్యర్థులు ప్రజలను మెప్పించే ప్రయత్నాల్లో బిజీగా మారారు. రాబోయే రోజుల్లో ప్రచారం మరింత వేడెక్కే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.



ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్న గిరిజనులు

## ఆగని వలసలు..గిరిజనులకు తప్పని తిప్పలు

### ఖాళీ అవుతున్న తండాలు..వలసలు ఆపడంలో పాలకులు విఫలం

**మనూర్, నవంబరు 26, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం సిద్ధించి 8 దశాబ్దాలు దాటుతున్నా నేటికీ నారాయణఖేడ్ ప్రాంతం నుంచి గిరిజనుల వలసలు మాత్రం ఆగడం లేదు. పొట్టకూటి కోసం ప్రతి ఏడాది నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా తండాల నుంచి చెరుకు నరికేందుకు చక్కర కర్మాగారాలకు గిరిజనులు, పలువురు వలసలు వెళుతున్నారు. దీంతో తండాలు ఖాళీ అవుతున్నాయి. కాగా చలికాలం కావడంతో వలస వెళ్లిన ప్రాంతాల్లో కష్టాలు పడుతూ అవస్థలకు గురికావాల్సి వస్తోంది. పలు తండాలలో చిన్న పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులు ఇండ్లకు తాళాలు వేసి 5 నెలల పాటు వలసల జీవితాన్ని గడుపుతున్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు లేకపోవడంతోనే వలసలు తప్పడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా 210కి పైబడి గిరిజన తండాలు ఉండగా ఉమ్మడి మనూర్ మండలంలో 48 గిరిజన తండాలు ఉన్నాయి. మండలం పక్కనే మంజీరా నది ప్రవహిస్తున్నా వ్యవసాయ సాగుకు ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. ఈ ప్రాంతంలో సారవంతమైన భూములు లేక పంటలు పండటంలేదు. అంతేగాక నీటి వసతి లేక అరకొర పంటలు పండుతుంటాయని రైతులు అంటున్నారు. బతుకుదెరువు కోసం ఎక్కడో ఓ చోటకు వెళ్లి జీవనం సాగిస్తున్నామని చెబుతున్నారు. ప్రతి సంవత్సరం దీపావళి ముగియగానే కామారెడ్డిలోని మాగీ, జహీరాబాద్ ప్రాంతంలోని గాయత్రి, సంగారెడ్డిలోని గణేష్ చెరుకు కర్మాగారాలతో పాటు పక్కనే ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు నారాయణఖేడ్ ప్రాంతం నుంచి గిరిజనులు, ఇతరులు వేల సంఖ్యలో వెళుతూ ఉంటారు.

### విద్యకు దూరం అవుతున్న చిన్నారులు...

ప్రతి సంవత్సరం నవంబరు మాసంలో నారాయణఖేడ్ ప్రాంతం నుంచి గిరిజనులు, ఇతరులు 5,6 నెలలకుపిల్లా పాపలతో పనులకోసం వలసలు వెళుతుండటంతో చిన్నారుల చదువులు సంకనాకిపోతున్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చిన్నారుల భవిష్యత్తు భూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న పాలకులు కాని, రాష్ట్ర పాలిస్తున్న ప్రభుత్వాలు కాని వలసలు నివారించేందుకు తీసుకుంటున్న జాగ్రత్తలు మాత్రం కానరావడం లేదు. ఎన్నికల సందర్భంగానే వలసల గురించి మాట్లాడి ప్రజలు ఓట్లు దండుకుని గెలిచాక వలసల ప్రస్తావనే ఉండదు. నారాయణఖేడ్ ప్రాంతంలో రెండు మూడు కర్మాగారాలు ప్రారంభం అయితే ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు ఆగుతాయని కూలీలు అంటున్నారు.

## చేనేత మగ్గాలను పరిశీలించిన రష్యా ప్రొఫెసర్లు

**గజ్వేల్ టౌన్, నవంబరు 26 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని చేనేత సహకార సంఘంలోగల చేనేత మగ్గాలను బుధవారం రష్యా నుండి వచ్చిన ప్రొఫెసర్లు ఆండ్రీ, లుపా, అలీనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొఫెసర్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొల్లిబత్తుల దేవదాస్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి చేనేత వస్త్రాలు ఆరోగ్య సూచికగా కొనియాడారు. దేవతలకు వస్త్రాలు అందించడంతో పాటు ప్రజల మానప్రాణాలను కాపాడేందుకు వస్త్రాలు అందించిన పద్మశాలీలు అందరికీ పాదాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు బాలచంద్రం, బింగి పురుషోత్తం, రామకోటి రామరాజు, కృష్ణమూర్తి, ఆంజనేయులు, పూల సత్యం, శ్రీనివాస్, గాడిపల్లి అనూఫ్, బలరాం, దేవసాని వాసుదేవ్, కోట కిషోర్, గాడిపల్లి ఎల్లంరాజు, దేవసాని హనుమాన్‌దాస్, తలకొక్కుల ప్రేమ్‌కుమార్, నాగరాజు,గుండు మల్లేశం, సుధాకర్, సాయి, మహేష్, నరేష్, మహేందర్, సత్యనారాయణ, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.



చేనేత మగ్గాలను పరిశీలిస్తున్న రష్యా ప్రొఫెసర్లు

# నోటిఫికేషన్‌తో వేడెక్కిన పంచాయతి రాజకీయం

- బలమైన అభ్యర్థుల వేటలో ప్రధాన పార్టీలు
- అవకాశం ఇవ్వకుంటే రెబెల్‌గా బరిలోకి..
- జిల్లాలో 613 పంచాయతీలకు ఎన్నికలు

**జోగిపేట, నవంబరు 26, ప్రభాతవార్త:**

పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావటంలో గ్రామాల్లో హడావుడి మొదలైంది. ఈ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ఎదురు చూసిన వారికి నోటిఫికేషన్ విడుదల కావటంతో అవకాశం లభించింది. రిజర్వేషన్లు ఖరారవటంతో అభ్యర్థుల వేటలో పార్టీల నాయకులు ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తాము బలపరిచిన అభ్యర్థినే గెలుపించుకోవాలనే ధృఢసంకల్పంతో పార్టీల నాయకులు ఉన్నారు. అందుకోసం బలమైన అభ్యర్థులను వెతుకుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఈ హడావుడి ఆరంభమైంది. ఆర్థికంగా పటిష్ఠంగా ఉండటంతో పాటు గ్రామాల్లో అందరితో కలుపుగోలుగా ఉండే అభ్యర్థులను బరిలోనిలబెట్టాలనే యోచనలో ప్రధాన పార్టీలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 613 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో అన్‌రిజర్వ్‌డ్ స్థానాల్లో, పారిశ్రామికంగా అవకాశాలున్న గ్రామ పంచాయతీల్లో విపరీతంగా పోటీ నెలకొంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పార్టీ తరపున అవకాశం పొందేందుకు అన్ని ప్రయత్నాలు ఆరంభించారు. ఇందుకోసం గ్రామాల్లో వ్యతిరేకంగా ఉన్న వాళ్లను సైతం తమవైపుకు తిప్పుకుని అధికార పార్టీ నుంచి బరిలో నిలిచేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. కేవలం అధికార పార్టీ నుంచే కాకుండా ప్రతిపక్ష బిఆర్‌ఎస్, బిజెపి నుంచి సర్పంచు బరిలో నిలిచేందుకు పోటీపడుతున్నారు. పోటీలో నిలిచేందుకు ప్రయత్నిస్తున్నవారు ఆయా పార్టీల అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకుని, తమ అభ్యర్థిత్వాన్ని బల పరిచేందుకు అన్నిరకాల ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారు. గతంలోకంటే ఈసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఎక్కువమంది ఉత్సాహం చూపుతున్నారు.




డాకూరు గ్రామపంచాయితీ భవనం

### యువత అత్యుత్సాహం...

గతంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటే గ్రామాల్లో పెద్దమనుషులు, పంచాయితీలు చెప్పే వారు లేదు ఊళ్లో పలుకుబడి ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. గ్రామాల్లో రాజకీయ చైతన్యం పెరిగిపోవటంతో ఎక్కువగా యువకులే పోటీచేసేందుకు పోటీపడుతున్నారు. కొన్నేళ్లతరబడి తమ మాటే శాసనంగా చలామణి అయ్యే గ్రామాల్లోనూ ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. ఇంకా ఎన్నాళ్లు మీరే ఉంటారంటూ యువత వారికి ఎదురు తిరుగుతున్న పరిస్థితి ఏర్పడింది. గతంలో యువత రాజకీయాలపై అంతగా ఆసక్తి చూపేవారు కాదు. కానీ ప్రస్తుత సమాజంలో యువతే రాజ కీయాల్లో కీలకంగా మారారు. వారు ఏదిచెబితే అది చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం గ్రామాల్లో అభ్యర్థులను ఎంపిక చేస్తున్న సందర్భంలోనూ యువత మద్దతు ఎక్కువగా ఉన్నవారినే బరిలో నిలి పేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం రెండుసంవత్సరాల క్రితం వరకూ బాగా సాగింది. ఈ పరిస్థితుల్లో కొంతమంది ఈ వ్యాపారంలో బాగా డబ్బులు సంపాదించి గ్రామాల్లో ఓ స్థాయిని మెయింటేన్ చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బాగా సంపాదించి, రాజకీయంపై ఆసక్తి ఉన్న వారు చాలారోజుల నుంచే గ్రామాల్లో యువతను ఆకర్షించేందుకువారికి కావాల్సినవి సమకూరుస్తున్నారు. ముఖ్యంగా వినాయకచవితి, భవానీ మాత నవరాత్రుల సమయంలో యువతకు కావాల్సిన వాటిలో ఎక్కువగా వారే ఖర్చుపెట్టుకుంటూ వస్తున్నారు. ఇలాంటివారు ప్రస్తుతం ఎన్నికల్లో పోటీచేసేందుకు ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా అన్‌రిజర్వ్‌డ్ స్థానాల్లోనే ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. మిగతా బిసి, ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు వచ్చిన గ్రామపంచాయతీల్లోనూ అభ్యర్థుల ఎంపికకు పోటీ బాగానే ఉన్నా అన్‌రిజర్వ్‌డ్ స్థానాల్లో ఉన్నంతగా లేదు.

### పార్టీలు అవకాశం ఇవ్వకుంటే స్వతంత్రంగా బరిలోకి...

గ్రామాల్లో రాజకీయ చైతన్యం ఎక్కువవటంతో అన్ని పార్టీలకు సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక చాలా కీలకంగా మారింది. గ్రామాల్లో పలుకుబడి ఉండటంతోపాటు అన్ని రకాలుగా తట్టుకునేవారికే పార్టీ అధి ష్ఠానం బలపరిచే అవకాశాలు ఎక్కువ. ఈ పరిస్థితు ల్లో రాజకీయంగా ఎదగాలనే ఆశ ఉన్న యువకులు మాత్రం ప్రస్తుతం ఈ పరిస్థితిని అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థిత్వాలను బలపరచని పక్షంలో రెబెల్‌గా నిలిచేందుకు వెనకాడని పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో యువతను బుజ్జగించటం అంత ఆషా మాషీగా కనిపించటం లేదు. మొత్తంమీద సర్పంచు అభ్యర్థుల ఎంపికకు ప్రధాన పార్టీలు తలలు పట్టుకోవాల్సిందే?

## లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలి

భారతీయ జీవిత భీమా సంస్థ జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య



ఎల్ఐసీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

**ముషీరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** త్యాగాలు చేసి, సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్‌ల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని భారతీయ జీవిత భీమా సంస్థ జోనల్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య డిమాండ్ చేశారు. బుధవారం కవాడిగూడలోని ఎల్ఐసీ డివిజన్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ కేంద్ర తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఎవరికీ దొరకదని, నైపుణ్యం కలిగిన నిరుద్యోగులను పేపర్ న్యాప్‌కిన్ మాదిరిగా పరిమిత కాలానికి ఉపయోగించుకొని, వదిలేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుణశేఖర్, డి.ఎస్.రఘు, కార్యవర్గ సభ్యులు నవీన్‌బాబు, జావిద్, ప్రవీణ్ మరియు సిటీ బ్రాంచ్ 8 ఉద్యోగులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయం పునః ప్రారంభం



దుర్గామాత ఆలయ పున: ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు

**ముషీరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజకవర్గం, నల్లకుంటలోని టిఆర్‌టిఐ కాలనీలో దుర్గా మాత ఆలయం పున: ప్రారంభమయింది. బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు విగ్రహ పునర్ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుమల వెంకటస్వామి రచించిన చమక్కులుతళుక్కులు గ్రంథావిష్కరణ

**చిక్కడపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త :** మానస ఆర్ట్ థియేటర్స్ ,త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత తిరుమల వెంకటస్వామి(టివి స్వామి) రచించిన .. చమక్కులుతళుక్కులు" గ్రంథావిష్కరణఅంకితోత్సవ సభ గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయనసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదిక లో జరుగుతుందని నిర్వహణ సంస్థ అధినేత, ప్రముఖ కవి ఉమ్మడిశింగు రాఘవ రావు (రఘుశ్రీ ) వివరించారు. ఆ రోజు ఆకాశవాణి విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ సి.ఎస్.రాంబాబు అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ కవి, విద్యావేత్త డాక్టర్ వై. రామకృష్ణారావు హాజరై ఆవిష్కరిస్తారని , సభలో గానసభ అధ్యక్షుడు కళా వి.ఎస్. జనార్ధనమూర్తి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లలితవాణి, ఆధ్యాత్మిక గాయకుడూ కడియాల ప్రభాకర్, ప్రముఖ రచయిత, నటులు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, ప్రముఖ విశ్లేషకులు జయసూర్య, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్ర రావు, కన్వీనర్ కొక భవాని తదితరులు పాల్గొంటారన్నారు. కాగా ఈ కృతిని రఘుశ్రీకి అంకితమివ్వనున్నారు.

## ఆకట్టుకున్న సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు




జ్యేష్ట రచయిత, కవిరచయిత డా. అంబల్ల జనార్ధన్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త :** రవింద్ర నాట్య మందిర్ గంటలకు మాహారాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బుధవారం మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమీ సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పరికిపండ్ల నరహరి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహ సంచాలకులు సచిన్ నింబాళ్ కర్ సారథ్యం వహించారు. ముంబయి నివాసి, జ్యేష్ట రచయిత, కవిరచయిత డా. అంబల్ల జనార్దన్ తో సహ పదకొండు మంది కవులు కవి సమ్మేళనంలో పాల్గొని కార్యక్రానికి వన్నె తెచ్చారు. సతీశ్ కోరాడ అన్నమయ్య, తదితరుల పాటలతో ప్రేక్షకులను అలరించారు. పి. నరహరి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం తెలుగు సాహిత్య అకాడెమీ నెలకొల్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. సాహితీ కార్యక్రమాల్లో మహిళలను, బాలబాలికలను కూడా చేర్చాలని సూచించారు. గురు రమేశ్ కోళి బృందం ప్రదర్శించిన తెలుగు, మరాఠీ నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంగెవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, కంటె అశోక్ సాంస్కృతిక కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఉన్నారు. ముంబయి తెలుగు సంస్థల సమాఖ్య అధ్యక్షులు గంజి జగన్ బాబు మొత్తం కార్యక్రమం పర్యవేక్షి ంచించారు. హరీష్ వందన సమర్పణతో సభముగిసింది.

## గాంధీనగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



గాంధీనగర్ డివిజన్‌లో రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తదితరులు

**చిక్కడపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్ లో రోడ్ల అభివృధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ అన్నారు. బుధవారం డివిజన్ లోని డివిజన్ లోని టెలిఫోన్ ఎక్చేంజి ప్రక్కన వీధిలో గుంతలు పడి పాదచారులకు ఇబ్బందికరంగా మారిన రోడ్డుకు నూతనంగా మొదలుపెట్టిన పనులను జిహెచ్ ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అందిన ఫిర్యాదు మేరకు విడి సిసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు జరిపిస్తున్నమని అన్నారు. డివిజన్ లో మరికొన్ని చోట్ల కూడా పనులు శరవేగంగా జరుతున్నాయని, త్వరలో ఎక్కడ గుంతలు లేని రోడ్లతో గాంధీనగర్ డివిజన్ ను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్,శ్రీకాంత్, పి.నర్సింగ్ రావు,ఆనంద్ రావు, సాయి కుమార్,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యంగ దినోత్సవం



ఫిలింనగర్‌లోని మహనీయుల కూడలిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు



ఇందిరానగర్‌లో అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు



కవాడిగూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు



అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న ఆ సంస్థ కార్యదర్శి పొట్టూరి పద్మజ తదితరులు



భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్‌గూడలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు




డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్యులు మాడభూషి శ్రీధర్.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పబ్బతి శ్రీకృష్ణ

## తక్షణమే గ్రామ పంచాయతీ ఎన్నికలను రద్దు చేయాలి

**సైఫాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, జివో నెంబరు 46ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది బిసి సంక్షేమ సంఘం నాయకులు బుధవారం బషీర్‌బాగ్ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేశ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్త శుద్ధి ఉంటే తక్షణమే గ్రామ పంచాయతీ ఎన్నికలను రద్దు చేసి, 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. రెండేళ్ళుగా బిసిలను మోసం చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి బిసిలంతా ఒక్కటై తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. కోర్టు తీర్పు రాక ముందే ఎన్నికలకు నోటిఫికేషన్‌ను ఎందుకు జారీ చేయించారని నిశితంగా విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్‌లు సాధించేంతవరకు తగ్గెది లేదని, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను సిఎం అమలు చేయకుండా



బషీర్‌బాగ్‌లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న బిసి నాయకులు

కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని, బిసిలను రాజకీయంగా, రాజ్యాధికారాని దూరంగా అణగదొక్కెందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌ల సాధన కోసం త్వరలో వేలాది మంది బిసిలతో త్వరలో చలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు మల్లేష్ యాదవ్, సి.రాజేందర్‌ముదిరాజ్, అనంతయ్య, జిల్లపల్లి అంజి, రాజ్‌కుమార్, లతాసింగ్, రామ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థ పటిష్టంతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది

**నాంపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరికీ సమానహక్కులు ఉంటాయని, పేద ధనిక, లింగవివక్ష, ప్రాంతీయ మతాలకు అతీతంగా ప్రతీఒక్కరికి ఒకేన్యాయం వర్తిస్తుందని, న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే ప్రజాస్వామ్యం ఫరిడవిలుతుందని వక్తలు అన్నారు. మెగాసిటీ నవకళావేదిక, ఆర్ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన న్యాయ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ మీరా మొహినుద్దీన్ విశిష్ట అతిథులు డి.ఎల్.పాండు, డా. టి.ఆనందమూర్తి, సిహెచ్.రఘురామారావు, ఆర్.భాస్కరనేత, ఎర్ర లచ్చన్న, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, సాయికుమార్ తదితరులతో కలిసి సమాజంలో ప్రజలకు న్యాయం చేయడానికి విశేషంగా పాటుపడుతున్న సుమారు 30మంది న్యాయవాదులను



న్యాయశ్రీ అవార్డు గ్రహీతలతో జస్టిస్ గౌస్ మీరామొహినుద్దీన్, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ, పాండు తదితర అతిథులు

ఘనంగా సత్కరించి న్యాయశ్రీ అవార్డులను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపి మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ పెరిగిపోతున్నా నేటికీ న్యాయం, చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపట్ల చాలామందికి అవగాహన లేదని, వీటిపట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అందరికీ సరైన న్యాయం అందేలా న్యాయవాదులు కృషిచేయాలని వక్తలు అన్నారు. చివరిగా న్యాయశ్రీ అవార్డు గ్రహీతలు తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు.

## చట్టం ఎవరికీ చుట్టం కారాదనే సందేశాత్మకం నాటకం రావణయాత్ర

**నాంపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త :** నేటి సమాజంలో మహిళలు, ఆడపిల్లలు, అభాగ్యురాళ్లపై జరుగుతున్న అత్యాచారాలు, మానభంగాలు వంటి ఎన్నో అకృత్యాలకు పాల్పడుతూ చట్టం నుండి తిప్పంచుకుని యదేచ్చగా తిరుగుతున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని, చట్టం ఎవ్వరికీ చుట్టంకాదు, అందరికీ సమానమేనన్న ప్రధాన సందేశంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాజు రచించిన రావణయాత్ర నాటకం అద్భుతంగా ప్రదర్శించబడి కళ్లుతెరిపించిందనడంలో సందేహం లేదు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, సహృదయ కల్చరల్ గ్రూప్ హైదరాబాద్ సంయుక్త నిర్వహణలో నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో రావణయాత్ర నాటకం ప్రదర్శింపబడింది. కథాంశంలోకి వెళితే వైకుంఠంలో ఉన్న జయవిజయులు నారద మహర్షి ద్వారా నేడు భూలోకంలో విద్య వైద్య సాంకేతిక రంగాలలో మానవుడు సాధించిన ఘనతను తెలుసుకుని నాడు శ్రీరామచంద్రుడు నడయాడిన భారతావనిని రావణ అంశంతో భూలోక యాత్రకు వస్తాడు. శివ అనే యువకుడి మేనకోడల్ని కొంతమంది యువకులు అత్యాచారంచేసి దారుణంగా



రావణుడు నాటకంలో ఒక దృశ్యం

చంపి చట్టానికి దొరకకుండా కోర్టులో సాక్ష్యాలను తారుమారుచేసి తప్పించుకుంటారు. ఈ అన్యాయాన్ని సహించలేని రావణుడు వారిని చంపడమేకాక యుగాలు మారుతున్నా స్త్రీలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉండడం, వారికి రక్షణగా ఉంటూ యుగాంతం వరకు భూలోకంలోనే ఉండడండి అనడంతో నాటకం ముగుస్తుంది. వినూత్న రచన దర్శకత్వంతో విశ్వవిద్యాలయ రంగస్థల కళలశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాజు తన అద్వితీయత పటిమనుచాటుకుని ప్రశంసలు అందుకున్నారు.

## సంక్షేమ కార్యక్రమాలతో కాలనీ అభివృద్ధి



కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు బాసుపల్లి నాగదీప్‌గౌడ్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం

**కుత్బుల్లాపూర్, నవంబరు 26 ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ సంక్షేమానికి నిరంతరం శ్రమించి అభివృద్దిలో సంక్షేమ సంఘ సభ్యుల సహాయ.సహాకారాలతో ముందడుగు వేస్తానని నూతనంగా కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన బాసుపల్లి నాగదీప్‌గౌడ్ ప్రమాణంచేశారు. వెంకటేశ్వరనగర్ కాలనీలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి కాలనీ సంక్షేమసంఘ ప్రతినిధులు, కాలనీ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వెంకటేశ్వరనగర్ సంక్షేమ సంఘ ప్రధానకార్యదర్శిగా మనోహార్ ముదిరాజ్ గువ్వల, కోశాదికారిగా సేగురి జ్ఞానేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పటల రమణమూర్తి, సహాయ కార్యదర్శిగా వరద శ్రీనివాస్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆంజనేయ రెడ్డి మదిరెలను భారీ మెజార్టీతో గెలిపించిన కాలనీ ప్రజలు, ఓటర్లకు బాసుపల్లి నాగదీప్‌గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా అధ్యక్షులు నాగదీప్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహయ, సహకారాలతో కాలనీ సంక్షేమానికి పాటుపడతామని హామీఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్ల మరమ్మత్తులు, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకుసాగుతామన్నారు. వర్షాకాలంలో ప్రధాన నాల పొండిపొర్లుతూ ప్రజల్ని తీవ్ర ఇబ్బందికి గురిచేస్తుందని దీని పరిష్కారానికి ప్రత్యేకశ్రద్ధ వహిస్తానని హామీఇచ్చారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎర్రోళ్ల శ్రీనివాస్



పికెట్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేత డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

**కంటోన్మెంట్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడంతోనే అణగారిన వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఎస్సీ,ఎస్టీ కమీషన్ తొలి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్,రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ నేత ఏ.ఎల్ అనంద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎర్రోళ్ల పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, శత్రు,శేఖర్, రొట్టెల సునీల్,రోషన్,రాఖేశ్,మనీషా పాల్గొన్నారు.

**డి.బి.దేవేందర్‌ను పరామర్శించిన ఎర్రోళ్ల**

బోయిన్‌పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ కుమారుడు శరత్ ఈ నెల 23న గుండె పోటుతో మృతి చెందగా బుధవారం ఎర్రోళ్ల శ్రీనివాస్ దేవుడు కుటుంబాన్ని పరామర్శించారు.

## పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

-శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్ ముదిరాజ్

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు అర్పించిన మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాని స్టేబుల్ కిష్టయ్య త్యాగాన్ని రాష్ట్రప్రభుత్వం గుర్తించి, ఆయన వర్ధంతి డిసెంబర్ 1న అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండా ప్రకాశ్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కిష్టయ్య 16వ వర్ధంతి కార్యక్రమాన్ని డిసెంబర్ 1న గన్‌పార్కు వద్ద ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తెలంగాణ ముదిరాజ్ మహాసభనేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రాము మండల, జిల్లా కేంద్రాల్లోని అన్ని పోలీస్ స్టేషన్లలో కిష్టయ్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని కిష్టయ్య జీవిత చరిత్రకు సాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈసందర్బంగా ముదిరాజ్ మహాసభ నాయకులతో కలిసి కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో మహాసభ నేతలు కనకయ్య, యాదగిరి, పినారాయణ. నీలం రాజు, మర్రి ప్రభాకర్, పెద్ది విజయ కుమార్. ప్రబాకర్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బండా ప్రకాశ్ ముదిరాజ్, కనకయ్య, యాదగిరి, నారాయణ, రాజు, ప్రభాకర్ తదితరులు

## రాజ్యాంగాన్ని రక్షించాలి : హనుమంతరావు



**హైదరాబాద్ నవంబరు26,ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగం అమలు పరిచిన దినోత్సవం సందర్భంగా అంబర్పేట్ శ్రీ రమణ చౌరస్తా లోగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హనుమంతరావు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ రాజ్యాంగం రాసిన అంబేద్కర్ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయనను మర్చిపోవద్దని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్లో అమిత్ షా అంబేద్కర్ను అవహేళన చేస్తూ మాట్లాడారని అది సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా యాదవ సంఘం జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ మాజీ కార్పొరేటర్ పి నారాయణస్వామి డి పి సి సి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ పి రామ్మోహన్ గడ్డం శ్రీధర్ ఈ ప్రభాకర్ క్నోట అనిల్ రావుల సుధాకర్ జాంగిర్ భాయ్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కే దయానంద్ కుంకుమ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

### 51 రోజుల పాటు అయ్యప్ప స్వాములకు అన్నదానం



పడిపూజ చేసి అన్నదానం ప్రారంభించిన బాస్‌ప్రతినిధులు

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 26 ప్రభాతవార్త:** భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆద్వర్యంలో ప్రతి యేటామాదిరిగానే ఈయేడు కూడా మాల ధరించిన అయ్యప్ప స్వాములకు 51 రోజుల పాటు అన్నదానంచేయడం సంతోషదాయకమని అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవి అన్నారు.బుధవారం ఉస్మాన్‌గంజ్ బాస్‌కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి పడి పూజలు చేశారు.అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదానం, ఆల్పహార కార్యక్రమాన్ని బాస్ అధ్యక్షులు మేడిశెట్టి రాకేష్,కార్యదర్శి భద్రేశ్వర్,విజయ బాస్కర్,కోశాధికారి సిఎ అనిల్ నాయర్,ఎస్ఐ లక్ష్మన్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఇన్‌స్పెక్టర్ రవి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మాల ధరించిన అయ్యప్పస్వాములకు 51 రోజుల పాటు అన్నదానం చేయడం పట్ల బాస్ ప్రతినిధులను అభినందించారు.తల్లిదండ్రులు కోల్పోయిన అనాథాలను అక్కున చేర్చుకుని వారికి విద్యావసతితో పాటు, గోశాలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.కార్యక్రమంలో అన్నదాన కమిటి ఇన్‌చార్జ్ ఎం.జగదీష్,వై.కృష్ణ, హరికృష్ణ,నర్సింగ్,కె.రాజు, విజయేందర్‌రెడ్డి,నరేష్‌పటేల్,ఎం.శ్రీనివాస్ స్వాములు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన రవీందర్ చారికి శుభాకాంక్షలు వెల్లువ



ఏడిఈ రవీందర్ చారిని సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

**అత్తాపూర్ నవంబరు 26 ప్రభాతవార్త :**

ఏడిఈగా పదోన్నతి పొందిన గగన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ ఏఈ రవీందర్ చారికి శుభాకాంక్షలు వెల్లువెతాయి.గగన్‌పహాడ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌చారి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరుగా పదొన్నతి పొందిన సందర్బంగా బుధవారం గన్‌పహాడ్ విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో పలువురు యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు,అనిల్, డివిజన్ కార్యదర్శి సిద్ధులు ,రాములు, సురేష్, రత్నాకర్,సుధీర్,తదితరులు పాల్గొన్నారు

## చిత్రపురి కాలనీ కోసం ప్రభాకర్‌రెడ్డి కృషి అమోఘం

- అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్



మణికొండలోని చిత్రపురి కాలనీ పితామహుడు ప్రభాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్.

**నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త :**

మణికొండలోని చిత్రపురి కాలనీ ఏర్పాటు కోసం డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషి అమోఘమని అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్రపురి కాలనీలో ప్రభాకర్‌రెడ్డి విగ్రహానికి మాజీ కౌన్సిలర్ హైమాంజలి, కాలనీ వాసులతో కలిసి అనిల్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు సొంత ఇళ్లను కట్టివ్వాలని దాసరి నారాయణరావ్‌తో కలిసి అప్పటి ముఖ్యమంత్రులు, మంత్రులను అనేకమార్లు కలిసి, మణికొండలో భూమిని సాధించి పెట్టారని తెలిపారు. నేడు చిత్రపురి కాలనీలో కళామ్మతల్లి బిడ్డలు సొంతగూటిలో ఉంటున్నారంటే అది ప్రభాకర్‌రెడ్డి పెట్టిన బిక్ష అని వివరించారు. పట్టువదులని విక్రమార్కుడిలా నాయకుల వెంట పడి, సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని ఈ భూమిని సాధించి మనకు అందించారని గుర్తు చేశారు. కళామ్మతల్లి బిడ్డల బాగు కోసం ఆయన చేసిన సేవలు కలకాలం నిలిచిపోతాయని అనిల్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు చిత్రపురి కాలనీ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

### భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య

**నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త :** కుటుంబ సమస్యల కారణంగా భర్తతో గొడవపడిన భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నెక్నాంపూర్ గ్రామానికి చెందిన సంజీవ ప్రసాద్ భార్య డి.ప్రమీల(40) హౌస్‌కీపింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ నెల 24.వ,తేదీన భర్త సంజీవ్ ప్రసాద్‌తో కుటుంబ సమస్యల కారణంగా గొడవ పడింది. ఇరువురూ మాటామాట అనుకున్నారు. దీంతో మనస్థాపం చెందిన ప్రమీల రాత్రి 11:30.గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ప్రమీల భర్త సంజీవ్ ప్రసాద్, కూతురు రమ్యలు పరిసర ప్రాంతాలలో, బంధువుల వద్ద, పని చేస్తున్న ప్రాంతంలో వెతికినా ప్రయోజనం లేకపోయింది. దీంతో తన తల్లి అదృశ్యమైందని రమ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ శ్రీశైలం వివరించారు. ప్రమీల 5.1ఎత్తు ఉండి, తెల్లగా ఉంటుందని, తెలుగు-హిందీ రెండు భాషల్లో మాట్లాడుతుందని, ఆచూకి తెలిసిన వారు నార్సింగి పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరకు కిషన్‌బాగ్ ఓహెచ్, ఎన్‌ఎంగూడ ఓహెచ్,తేజస్వీనగర్,అర్షమహల్,షరీఫ్ నగర్,అల్లా మసీదు,ఎన్‌ఎంగూడ యుజిసి,హుడాకాలనీ,అసద్ బాబానగర్ ఫీడర్ల పరిధులలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

## గద్దర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం




విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన ఎమ్మెల్సీ కోదండరామ్

**అల్వాల్, నవంబరు 26 ప్రభాతవార్త:** అల్వాల్‌లోని బాలికలు ఉన్నత పాఠశాలలో గద్దర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలులో గెలుపొందిన విద్యార్థినిలకు ముఖ్య అతిధి ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్య కిరణ్ ఇతరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్లిఖార్జునరెడ్డి

## సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

**బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి**

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 26, ప్రభాతవార్త :** వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. బుధవారం పొట్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఆమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, అధికారం లోకి దాదాపు రెండు సంవత్సరం గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికలలో నిలబడే అర్హత కూడా లేదన్నారు. ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార బలముతో గెలిచి మా ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలిచి గెలిపించారని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదని, వచ్చే స్థానిక ఎన్నికలలో మాజీ శాసనసభ్యులు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తామన్నారు. సమావేశంలో బిఆర్యస్ పార్టీ నాయకులు మల్కిరెడ్డి మోహన్‌రెడ్డి, కొమ్మెర నర్సింహారెడ్డి, పాకాల శ్యామ్‌సుందర్ గౌడ్, నాంపల్లి శంకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**మిరుదొడ్డి, నవంబరు 26, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని స్వీకరించిన రోజును గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని అందె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు, అందె ప్రవీణ్, పర్శురాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**


మాట్లాడుతున్న శంకర్‌బాబు

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త :** భారతదేశ ప్రజాస్వామ్యానికి ఆత్మ భారత రాజ్యాంగం అని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం సంవిధాన దివస్‌గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు బోడిగే వెంకటేష్, ప్రధానకార్యదర్శి పోలోజు రాజేందర్‌చారీ, కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి బుర్ర రాజు, వివేక్,నాయకులు దేవేందర్‌రెడ్డి, రవి, పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బత్తుల కుమారస్వామి, నాయకులు స్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో...**

హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం రోజున జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ లలిత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం రవీందర్, సదానందం, లక్ష్మయ్య, కవిత, కవిత, ఆస్మాఫిర్దోస్, రాణి,.లైబ్రేరియన్ హిమబిందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు తదితరులు ఉన్నారు.

### జీతాల చెల్లించాలని తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, నవంబరు 26, ప్రభాతవార్త :** గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జీతాలు చెల్లించాలని బుధవారం తహశీల్దార్ శ్రీకాంత్ డాటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను మండలంలో 30 మంది ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి డేటా ఎంట్రీ పూర్తి చేశామని తెలిపారు. ఒక్క కుటుంబానికి చెందిన వివరాలను నమోదు చేసినందుకు రూ.30 చెల్లిస్తామని చెప్పి నేటికీ యేడాది పూర్తియైన జీతం చెల్లించలేదని వాపోయారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు వినయ్, ఆది, పర్శరాములు, రంజీత్‌లు పాల్గొన్నారు.

### పాఠశాలలోని సమస్యలను పరిశీలించిన డిఈవో

**కోహెడ, నవంబరు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరికోలు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను డిఈవో శ్రీనివాస్‌రెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ సాయికిరణ్‌తో కలిసి బుధవారం సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదులు లేక రేకుల షెడ్‌లో విద్యాభ్యాసం చేస్తున్నారని... టాయిలెట్స్ లేవని పాఠశాల మైదానం ఎగుడు దిగుడుగా ఉండడంతో వర్షాలు పడితే నీరు వచ్చిచేరుతుందని తెలుసుకున్నారు.అలాగే ఉన్నత పాఠశాలలో తరగతి గదులలోని ఫ్లోరింగ్. కాంపౌండ్ వాల్ పాక్షికంగా దెబ్బతినడం జరిగిందని టాయిలెట్స్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో నిరుపయోగాం ఉన్నాయని పరిశీలించారు. సమస్యలపై ఎఈతో సమగ్ర నివేదిక తయారు చేయించి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని డిఈవో తెలిపారు. పరిశీలనలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, పాఠశాల రకార్డులను పరిశీలించారు. టెన్త్ విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మయ్య, హెచ్ఎంలు కృష్ణవేణి, వేణుగోపాల్, పిఆర్‌పి సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.


పాఠశాలను పరిశీలిస్తున్న డిఈవో శ్రీనివాస్‌రెడ్డి

# సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని అనంతరం రాజ్యాంగ తయారీకి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి 1949 నవంబరు 26న రాజ్యాంగం అమోదించబడిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమాతి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నిశాఖల అధికారులు, సిబ్బందితోకలిసి రాజ్యంగ ప్రతిజ్ఞను చదివించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందల ఏళ్ల ఈస్ట్ ఇండియా కంపెనీ, ఆంగ్లేయుల పాలనలో భారత ప్రజలకు స్వేచ్ఛలేకపోవడం, ప్రజల ప్రయోజనాలకంటే తమకోసం అనుకూల చట్టాలు అమలు చేశారన్నారు. 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమల్లోకి రావడంతో గణతంత్ర దినోత్సవంగా దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని వివరించారు. భారత రాజ్యాంగం ప్రతిపాదించే విలువలు – సమానత్వం, స్వేచ్ఛ, నాయ్యం, భావప్రకటన హక్కులు ప్రతి పౌరుడి జీవితంలో అచరణాత్మకంగా ఉండాలన్నారు. రాజ్యాంగ స్పూర్తిని కాపాడుతూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులు, సిబందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి


రఘునందన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

### విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎంపి రఘునందన్‌రావు

**నర్సాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతిష్టించిన శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి బుధవారం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిపరాశక్తి అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీఅయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్‌గౌడ్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్‌లను బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద రమేష్‌గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రాములునాయక్, మాజీ కౌన్సిలర్ లతరమేష్‌యాదవ్, ప్రేమ్‌కుమార్ సంతోష్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**ములుగు, నవంబరు 26 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని వంటిమామిడిలో లక్ష్మణ్‌గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్‌గౌడ్ గురుస్వామి 18వ సారి అయ్యప్పమాల వేసుకున్న సందర్భంగా మహా పడిపూజను ఘనంగా నిర్వహించగా అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహర పుత్రునికి పంచామృతాలతో అభిషేకం చేసి స్వామిని పదునెట్టాంబడి గుండా సన్నిధానంలో ప్రతిష్టించారు. ముందుగా విఘ్నేశ్వరునికి, అయ్యప్పస్వామికి, సుబ్రహ్మణ్యేశ్వరునికి పూజలు నిర్వహించిన అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజ ప్రాంగణం అయ్యప్పస్వామి నామస్మరణ, భజనలతో మార్మోగింది. అనంతరం మహా పడిపూజ తిలకించడానికి వచ్చిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదాన్ని అందజేశారు.

### ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

**గజ్వేల్ టౌన్, నవంబరు 26 (ప్రభాతవార్త):** పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లోగల జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని, వేగంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నర్సాపూర్ డివిజన్ టిబేస్ నూతన కమిటీ

**నర్సాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం తెలంగాణా ఎంప్లాయిస్ సేవా సంఘం నర్సాపూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు పరిశీలకులుగా టీ బేస్ జిల్లా అధ్యక్షుడు గుగ్లోత్ రామ్‌చందర్, జిల్లా కోశాధికారి లకావత్ గణేష్ వ్యవహరించగా ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నర్సాపూర్ డివిజన్ టిబేస్ నూతన అధ్యక్షుడిగా చేన్ననాయక్, ప్రధాన కార్యదర్శిగా కోల రవినాయక్, ఉపాధ్యక్షులుగా బి లాలునాయక్, అసోసియేట్ అధ్యక్షులుగా లకావత్ దాక్యాజాదవ్, కే ఫులిసింగ్, కోశాధికారిగా డి రాజు, ఉపాధ్యక్షులుగా అలావత్ రవినాయక్, బాల్యానాయక్, వి సునీత, కే.రాములు, జై వాసు, రామ్ కార్యదర్శులుగా జె రాజు నరహరి, సుధాకర్, రమేష్, అనితా భాయ్ ప్రచార కార్యదర్శులుగా బాల్ సింగ్, ఎం సురేష్, ఎం మహేందర్, సుమన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### వైభవంగా వల్లి దేవసేన శ్రీసుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం

**వర్గల్, నవంబరు 26(ప్రభాతవార్త):** శ్రీసుబ్రహ్మణ్య స్వామివారి జన్మదినం సందర్భంగా వర్గల్ క్షేత్రంలో సుబ్రహ్మణ్య షష్టి (స్కంద షష్టి) మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు బుధవారం తెల్లవారు జామున శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు, దివ్య దర్శనం, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తుల భజనలు, కోలాటం, ఆధ్యాత్మిక సంబురాల మధ్య శ్రీసతీ సమేతులైన స్వామి వారిని ఆలయ పురవీధుల్లో ఊరేగించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన సభా మండపంలోని కళ్యాణ వేదికపై అధిష్టింపజేశారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సిద్ధాంతి దంపతులు అందజేయగా ఆలయ అర్చకులు, గురువులు, భక్తులు నిర్వహించిన స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం,జిలకర బెల్లం, తలంబ్రాల సమర్పణ, యజ్ఞోపవీత ధారణ తదితర భక్తులను కను విందు చేశాయి. సుమారు మూడు గంటల పాటు నిర్వహించిన కళ్యాణ మహోత్సవం స్వామివారి వైభవాన్ని భక్తులకు సిద్ధాంతి చంద్రశేఖరశర్మ చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

### హనుమాన్ మందిర్‌లో సాముహిక అభిషేకాలు

**సదాశివపేట, నవంబరు 26 (ప్రభాతవార్త):** శ్రీసుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి సామూహిక అభిషేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మాజీ కౌన్సిలర్ నాగరాజుగౌడ్, ప్రసాద్‌గౌడ్ దంపతులు, పోల సతీష్ కుమార్ స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో శివ రుద్రప్ప, గాజుల అశోక్, పోల మనోహార్, గున్నాల శివ, పంతులు చంద్రశేఖర్, భజన పంతులు శ్రీనివాస్, శ్రీరామ్ శ్రీనివాస్, జయరాం, మనోహర్, పోల సంగమేశ్వర్ భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

### విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు మొబైల్ సైన్స్ ల్యాబ్

**సదాశివపేట, నవంబరు 26 (ప్రభాతవార్త):** బుధవారం పట్టణంలోగల ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో సైన్స్ అధికారుల బృందం సభ్యుల భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, గణితశాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి 250కు పైగా ప్రయోగాలు చేసి వాటిని విద్యార్థులకు వివరించడానికి ఉపయోగించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడం కోసం ప్రతి మారుమూల ప్రాంతంలోని అందరి విద్యార్థులకు సైన్స్ పరికరాలు అందుబాటు కోసం ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ, విద్యార్థులచే ప్రయోగాలను చేయించడం జరుగుతుందని, ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థులు ఎక్కువ రోజులు గుర్తుంచుకుంటారనే ఉద్దేశంతో ఈ సంచార ప్రయోగశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

### కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మెదక్ ప్రతినిధి నవంబరు 26, ప్రభాతవార్త:** మెదక్ కలెక్టరేట్‌లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్పూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ ఏ.వో యూనస్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీరాయరావ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...**


కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**వెల్దుర్తి, నవంబరు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరాయరావ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కళాశాలలో ఘనంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ ఆమోదం పొందిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని వారు తెలిపారు. భారత రాజ్యాంగ సామాజిక న్యాయం స్వేచ్ఛసమానత్వం వంటి విలువలను అలాగే భారత రాజ్యాంగాన్ని సర్వసత్తక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గుణ తంత్ర రాజ్యమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసన్ తో పాటు అధ్యాపకులు శామయ్య మహేష్ గౌడ్ స్వామి మదన్మోహన్ శ్రీనివాస్ మాలతి దేవి సునీల్ రేణుక దేవి అధ్యాపకేత్ర సిబ్బంది ఇమ్రాన్ అక్బర్లు పాల్గొన్నారు.

### ఆంక్షరెడ్డిని సన్మానించిన బ్రాహ్మణ సేవా సంఘం నేతలు


తూంకుంట ఆంక్షరెడ్డిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సేవా సంఘం నేతలు

**గజ్వేల్, నవంబరు 26 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన తూంకుంట ఆంక్షరెడ్డిని బుధవారం గజ్వేల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నివాసంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నేతలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు దేశపతి శంకరశర్మ, ప్రధాన కార్యదర్శి రేబల్లి రవీందర్‌రావు, ఉపాధ్యక్షులు రాయారావు విశ్వేశ్వర్‌రావు, న్యాయ సలహాదారు ఏజిపి అష్టకాల కిరణ్‌సాగర్‌రావు, దేవునూరి రాజేశ్వర్, అక్కారం మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పౌరుడుకి సమాన హక్కులు కల్పించేదే రాజ్యాంగం

**నర్సాపూర్, నవంబరు 26,ప్రభాతవార్త:** ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే గొప్పపత్రంగా భారత రాజ్యాంగం నిలిచిందని నర్సాపూర్ గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ బలరాం అన్నారు. భారత రాజ్యాగం దినోత్సవాన్ని పురస్కరించుకొని బుదవారం గురుకుల కళాశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో సమానత్వం స్వేచ్ఛ న్యాయం వంటి విలువలను అందరికీ అందించే విధానాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## నాచగిరిలో హుండీ లెక్కింపు

**వర్గల్, నవంబరు 26 (ప్రభాతవార్త):**

నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో బుధవారం ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్‌గుప్త, కార్యనిర్వహణాధి.కారి విజయరామారావు ఆధ్వర్యంలో సిద్దిపేట డివిజన్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 154 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.29,62,845 నగదు, మిశ్రమ బంగారం 61 గ్రాములు, 1 కిలో 337 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు చందా నాగరాజు, గాలి కిష్టయ్య, ఉషశ్రీ రాజశేఖరశర్మ, కర్రె పద్మ వెంకటేష్, జగ్గయ్యగారి శేఖర్, నాయకం శ్రీనివాస్, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, భ్రమరాంభికా సేవా సమితి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి దేవాలయానికి**

### ఉత్సవ కమిటీ నియామకం

**కొమురవెల్లి, నవంబరు 26, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి నూతన ఉత్సవ కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పదవి కాలం డిసెంబరు 10 నుంచి మార్చి 21 వరకు అమలులో ఉంటుంది. డిసెంబర్ 14న నిర్వహించే స్వామి వారి కళ్యాణంతోపాటు మూడు నెలలు జరిగే జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి కమిటీ పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టనుంది. ఉత్సవ కమిటీ సభ్యులుగా గంగ నర్సింహారెడ్డి, చికిరి కొమురయ్య, మెరుగు నరేష్‌గౌడ్, పల్లె మహేష్, వంగరి వరలక్ష్మి, నంగునూరి సత్యనారాయణ,కటం శ్రీనివాస్, సర్ల లింగం, పయ్యవుల ప్రవీణ్ కుమార్, నర్సింహా యాదవ్, అలుగల మల్లేశం, బొచ్చు ఎల్లయ్య, గొరిగె రవిలను నియమిస్తూ దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

### అన్నదాన సత్రానికి విరాళాలు అందజేత

**కొమురవెల్లి, నవంబరు 26, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించే అన్నదాన సత్రానికి భక్తులు, దాతలు తమ వంతు సేవలు అందిస్తున్నారు. ఒగ్గుపూజారుల కుటుంబానికి చెందిన దంపతులు తులసి మల్లేష్‌యాదవ్ దాతృత్వంతో ముందుకు వచ్చి సత్రానికి ప్రత్యేకంగా విరాళం అందించారు. భక్తజన సేద్యం కోసం ఏర్పాటు చేసిన ఈ సత్రం ద్వారా ప్రతి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. అన్నదాన సత్రానికి తన వంతు సహాయం అందించిన మల్లేష్ యాదవ్ దంపతును ఆలయ అధికారులు అభినందించారు.

### పేద కుటుంబానికి బియ్యం అందజేత

**చిన్నకోడూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోనెపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత యాదయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్‌యాదవ్ 50 కిలలో బియ్యం అందజేశారు. పేద కుటుంబానికి సహాయం అందించడం సంతృప్తిగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంతగిరి చంద్రశేఖర, కొమ్ము ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలి : డిఇవో

**చిన్నకోడూరు, నవంబరు 26, ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని డిఈవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు నేతి కైలాసం సహకారంతో విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో తిరుపతి, సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నేతి కైలాసం మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మయ్య, విశ్రాంత హెచ్ఎం నాగభూషణంరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.

### వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

**చేర్యాల, నవంబర్ 26,ప్రభాతవార్త :** సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని అయ్యప్పస్వామి ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పండితులు దేశపతి చేతన్యశర్మ, ప్రహ్లాద్ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అర్చన అభిషేక కార్యాక్రమాలను నిర్వహించి ప్రత్యేక వేదిక ద్వారా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అయ్యప్ప స్వాములు చేసిన భజన కార్యక్రమంతో ఆలయ ఆవరణ మార్మోంది. మెదట సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహన్ని పల్లకిలో తీసుకరాగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. సాయంత్రం స్వామికి పట్టాభిషేకం నిర్వహించి సంకీర్తన చేశారు.వచ్చిన భక్తులకు తీర్ద ప్రసాదలను అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

### సైడ్ డ్రైనేజీ కాల్వలో పడి వ్యక్తికి గాయాలు

**చేర్యాల, నవంబరు 26, ప్రభాతవార్త :** పట్టణంలోని సెంట్రల్ బిర్యాని పక్కన ఉన్న సైడ్ డ్రైనేజీ కాలువలో పడి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన అంబటి వెంకటేశ్వర్లు బుధవారం సెంట్రల్ బిర్యాని పక్కన ఉన్న వీధిలో నుంచి మెయిన్ రోడ్డుపై సైకిల్‌పై వస్తుండగా అసంపూర్తిగా వదిలేసిన సైడ్ డ్రైనేజీ కాలువలో పడడంతో ముఖానికి గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు సైడ్ డ్రైనేజీ నిర్మాణా పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో స్థానికులు, దుకాణాదారులు ,సిద్దిపేట, జనగామ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరానని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని సముదాయించి తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం ఆయ్యేవిధంగా చూస్తామనడంతో ఆందోళన విరమించుకున్నారు.ఇప్పటికైన అసంపూర్తిగా వదిలేసిన సైడ్ డ్రైనేజీ కాలువల నిర్మాణా పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

### టేక్మాల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


టేక్మాల్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్న దృశ్యం

**టేక్మాల్, నవంబరు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగా నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు ఎర్రోళ్ల శేషు, ఆయా పార్టీల నాయకులు పాపయ్య, కిశోర్, భాస్కర్, రాజు. రవి, మజర్, సాయిబాబా, సిద్దయ్య, అశోక్, గోవింధచారి, సాగర్, నరేందర్ పాల్గొన్నారు.

### డివైఎస్‌వో వెంకటనర్సయ్యకు సత్కారం

**సిద్దిపేట అర్బన్, నవంబరు 26,ప్రభాతవార్త :** జిల్లా యువజన క్రీడ అధికారి(డివైఎస్‌ఓ)గా ఇటీవల బాధ్యతలు స్వీరించిన జంగపల్లి వెంకట నర్సయ్యను తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ చెందిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబరులో జరిగే రాష్ట్రస్థాయి గోల్డ్‌కప్ టి–20, 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో పాల్గొనే జోన్–2లోని 8 జిల్లాల జట్లు లీగ్ దశలో తలపడనున్నాయని నరేందర్‌రెడ్డి తెలిపారు. పోటీలకు తమ వంతు పూర్తి సహకారం అందించాలని డివైఎస్‌ఓను కోరారు. కార్యక్రమంలో టిసిఎ జిల్లా కార్యవర్గ సభ్యులు మైలారం బాలరాజు, ఉమాపతి, బోనాల శ్రీనివాస్,నాగేంద్రబాబు పాల్గొన్నారు.


డివైఎస్‌ఓ వెంకటనర్సయ్యను సత్కరిస్తున్న దృశ్యం

## శివంపేటలో ముగిసిన ఆటల పోటీలు



శివంపేటలో క్రీడలు కొనసాగుతున్న దృశ్యం

**చౌటకూరు, నవంబరు 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శివంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండురోజుల పాటు కొనసాగిన పిఎంశ్రీ స్పోర్ట్స్ మీట్ ఆటలపోటీలు బుధవారంతో ఘనంగా ముగిసాయి, ఆటలపోటీల్లో భాగంగా క్రీడాకారులు ఫుట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, 100మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంప్, షార్ట్‌పుట్ క్రీడలను బాలురు, బాలికలకు వేరువేరుగా నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభచాటిన క్రీడాకారులకు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాతం రాములు, వీరేశం, వాణిశ్రీ, సునీతావేని, మాణిక్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**-భూమిపూజ చేసిన కార్పొరేటర్ పుష్పనగేష్**



సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 9వ బ్లాక్‌లో 40లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ బుధవారం భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల హబీబ్, జానీ, పీటర్, కావలి నగేష్, రాంజీ, సామ్రాట్, సిఎం మల్లేష్, గారెల శ్రీశైలం, అఫ్సర్, కృష్ణ, సురేష్, రాజు, కాసాల వీరేశం, మల్లేష్, భీమ్‌రావు, ఏఈ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సులేని హోటల్స్‌కు నోటీసులు



హోటళ్లల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ కంట్రోల్ అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త:**
లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న హోటల్స్‌కు నోటీసులు జారీచేసి సీజ్ చేసినట్లు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృతశ్రీ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోని, కంది గ్రామంలో రాయల్ కళ్యాణి హోటల్‌లో పరిశుభ్రత పాటించకుండా, లైసెన్సు లేకుండా నిర్వహిస్తున్నారని, మంగళవారం తనిఖీలు నిర్వహించి హోటల్ యజమానికి నోటిసులు జారీచేశామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృతశ్రీ తెలిపారు. తనిఖీలలో ఆమెతో పాటు ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## మనూర్‌లో జిన్నింగ్ మిల్



జిన్నింగ్ మిల్లును ప్రారంభిస్తున్న సిసిఐ అధికారి పూర్ణచందర్‌రావు

**మనూర్, నవంబరు 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్‌లో బుధవారం పార్వతీసంగమేశ్వర జిన్నింగ్ మిల్లును సిసిఐ సీనియర్ కమర్షియల్ అధికారి పూర్ణచందర్‌రావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వీర్‌శెట్టిలు ప్రారంభించారు. ఈసందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ పత్తిరైతులకు మెరుగైనసేవలందించాలని జిన్నింగ్ మిల్లుబాధ్యులకు సూచించారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన రైతులకు మళ్లీ కష్టాలు ఎదురుకాకుండా పత్తిని కొనుగోలుచేయాలని సూచించారు. రైతులకోసం ఏర్పాటుచేసిన మిల్లును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్వతీసంగమేశ్వర జిన్నింగ్ మిల్లు యజమాని విష్ణువర్ధన్‌రెడ్డి, విజయ్, మల్లేశం, రవి, జూనియర్ కమర్షియల్ అధికారి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లేబర్‌కోడ్‌లు వద్దు-పాత చట్టాలే ముద్దు

**-ఎల్ఐసి ముందు ఐసిఈయు నాయకులు నిరసన**




కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేస్తున్న ఐసిఈయు నాయకులు

**జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:**
పాతకార్మిక చట్టాలను మార్చి కొత్తగా లేబర్‌కోడ్స్‌లకు నోటిఫై చేసినందుకు నిరసనగా బుధవారం పట్టణంలోని జీవితబీమా సంస్థ(ఎల్ఐసి) కార్యాలయం వద్ద ఐసిఈయు ఆధ్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఐసిఈయు జహీరాబాద్‌శాఖ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ పాతచట్టాలే కార్మికులకు ముద్దుగా ఉన్నాయని, కొత్త కార్మికచట్టాలు తీసుకురావాల్సిన అవసరం లేదన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఉండేది లేదని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే 4 లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా తీసుకువస్తున్న లేబర్‌కోడ్స్‌లతో పని గంటలు పెరుగుతాయని, కేంద్రప్రభుత్వం యజమానులకు వత్తాసుపలికేలా చట్టాలను తీసుకురావడం తగదన్నారు. కార్యక్రమంలో ఐసిఈయునాయకులు మఠం రాజశేఖర్, సాయిహరి, బి.అశోక్, ఎ.చంటి, విష్ణుమార్కండేయులు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



నివాళి అర్పిస్తున్న పుష్పనగేష్



నివాళి అర్పిస్తున్న బిహెచ్ఈఎల్ ఉద్యోగులు



నివాళి అర్పిస్తున్న అంబేద్కర్‌సంఘం నాయకులు



రాజ్యాంగదినోత్సవంలో న్యాయవాదులు



నివాళి అర్పిస్తున్న దృశ్యం యూత్‌క్లబ్ సభ్యులు

**రామచంద్రాపురంలో...**

**నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్**

**రామచంద్రాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:**
బుధవారం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం మెయిన్ రోడ్డులో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్పొరేటర్ పుష్పనగేష్ కాంగ్రెస్ నాయకులతో కలసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నాగేష్, కాంగ్రెస్‌నాయకులు హబీబ్ జానీ, పీటర్, సామ్రాట్, రాంజీ, గారెలశ్రీశైలం, సిఎం మల్లేష్, మల్లేష్, భీమ్‌రావు, కాసాల వీరేశం పాల్గొన్నారు.

**ప్రీయాంబుల్‌ను పఠిస్తున్న బిహెచ్ఈఎల్ ఉద్యోగులు**
బిహెచ్ఈఎల్ ఉద్యోగులు రామచంద్రాపురం టౌన్‌షిప్ లోని ఎస్‌బిఐ బ్యాంక్ సర్కిల్‌నుంచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం వరకు వాక్‌థాన్ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ అధికారులు వై.శ్రీనివాసరావు, యూనియన్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**చక్రియాల్‌లో...**

**చౌటకూరు, నవంబరు 26, ప్రభాతవార్త:**
బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని మండల పరిధిలోని చక్రియాల్‌గ్రామంలో అంబేద్కర్‌సంఘం నాయకులు తలారి ప్రసాద్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్‌ల సంఘం మండల అధ్యక్షులు ఉప్పరి దేవదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, ఉపాధ్యాయులు రవికుమార్, శివకుమార్, లైన్‌మెన్ బేగరి రాజేష్, సంఘం నాయకులు చిటుకుల శ్రీనివాస్, పెంటయ్య, చిటుకుల నాగేష్, ఉప్పరి బాల్‌రాజ్, ఉప్పరి సుధాంశ్, కొత్తొల్ల శ్రీకాంత్, సాయి, మనోహర్, రాఘువేంద్ర, తేజ తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో కోర్టు హాల్‌లో...**

**జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:**
రాజ్యాంగ దినోత్సవాన్ని పట్టణంలోని కోర్టు హాల్‌లో న్యాయవాదులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.గోపాల్, న్యాయవాదులు అశోక్‌పాటిల్, బి.సంగప్ప, అంజయ్య, సాలమోన్, సంతోష్‌సాగర్, రఘునందన్‌రెడ్డి, రుద్రయ్యస్వామి, ఇస్మాలప్ప, శ్రీనివాస్‌ఖన్నా, జమీర్, కె.శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త:**
రామాయంపేటలోని మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యూత్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో అంబేద్కర్ యూత్‌క్లబ్ బాధ్యులు గావు సురేందర్, బైరం రమేష్, తోగరి బాలు, గావు కళ్యాణ్, కుందెన నాగరాజు, నవీన్, శివాజీ, శ్రవణ్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

## లింకు రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



లింకురోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, నవంబరు 26, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగురోడ్డు పనులలో భాగంగా మట్టిరోడ్డు(మొరం) గ్రావెల్స్ రోడ్డు పనులను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. పనులు నాణ్యతతో చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ దారం శంకర్, వినోద్‌పాటిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పండరిరెడ్డి, రామకృష్ణ మాజీ ఎంపిటిసిలు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నగేష్, తదితర ముఖ్య కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పనులు



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**రామాయంపేట, నవంబరు 26, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు పనిచేస్తున్నారని అధికార కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధి నాలుగోవార్డ్ బిసి కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావ్ సహకారంతో 35లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. సిసి రోడ్ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 250కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని, త్వరలో మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. రామాయంపేట మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బుర్ర అనిల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి, అల్లాడి వెంకటి, బాలు జొన్నల, సుంకోజు దామోదర్, విప్లవకుమార్, దండు శివ, వినయ్‌సాగర్, ఎన్నిశెట్టి అశోక్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌ల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజలో ఎమ్మెల్యే**



సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్ అభివృద్ధికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి బస్టాప్ వద్ద 98లక్షల 50రూపాయల అంచనా వ్యాయంతో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రహదారులు, అంతర్గత మురుగునీటి కాలువలు, కమ్యూనిటీ హాల్‌లు, నూతన పార్కుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వినతి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయంలో నిరసన



ఎల్ఐసి కార్యాలయంలో నిరసన వ్యక్తంచేస్తున్న ఉద్యోగుల దృశ్యం

**రామచంద్రాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వ కార్మికులకు అనుకూలంగా ఉన్న పాత లేబర్ చట్టాలను మారుస్తూ యాజమాన్యాలకు వత్తాసు పలికేలా కొత్తగా 4 లేబర్ కోడ్‌లను ఉన్న పళంగా అమల్లోకి తేవడాన్ని నిరసిస్తూ బుధవారం బిహెచ్ఈఎల్ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) కార్యాలయంలో మధ్యాహ్న భోజనం సమయంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోషియేషన్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీవాణి, గీత రాజాస్వామినాథన్‌లు మాట్లాడుతూ మాట్లాడుతూ కొత్తగా తీసుకువస్తున్న లేబర్ కోడ్ చట్టాలతో కార్మికులకు భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఉండే అవకాశాలు లేవన్నారు. 100 సంవత్సరాలు అనేకులు త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి కార్పొరేటర్‌లకు అనుకూలంగా ఉండే 4 లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీవాణి, కార్యదర్శులు గీత రాజాస్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో పార్కింగ్ గేట్లు తెరుచుకునేదెప్పుడు?

**-పార్కింగ్ చేసేందుకు వాహనదారులకు ఇబ్బందులు**

**-టెండరు దక్కినా ఎందుకీ జాప్యం?**



జోగిపేట ఆర్టీసి బస్టాండులో పార్కింగ్ స్థలం గేటుకు తాళంవేసి ఉన్న దృశ్యం

**జోగిపేట, నవంబరు 26, ప్రభాతవార్త:**
జోగిపేట ఆర్టీసి బస్టాండులో పార్కింగ్‌కు కేటాయించిన స్థలం గేటుకు నెలన్నరరోజులుగా తాళం వేసి ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్టాండు ఆవరణంలో వాహనాలు నిలిపితే బస్సులకు ఇబ్బంది అవుతుంది. ఈ పరిస్థితుల్లో గతంలో ఆర్టీసి అధికారులే నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్టీసి బస్టాండులోని పార్కింగ్‌స్థలంలో కాకుండా బస్టాండు ఆవరణలో వాహనాలు నిలిపితే జోగిపేట పోలీసులు భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఇప్పటికీ బస్టాండు ఆవరణలో ద్విచక్ర వాహనాలను గానీ, కార్లు, ఆటోలనుగానీ నిలపనీయటం లేదు. సంగారెడ్డి, మెదక్ సమీప గ్రామాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, మిగతాశాఖల్లో పని చేసే ఉద్యోగస్థులు జోగిపేట బస్టాండులో తమ వాహనాలు ఉంచి, జోగిపేటకు బస్సులో వచ్చి పార్కింగ్‌లో ఉంచిన వాహనాలను తీసుకెళ్లి తమ ఉద్యోగాలకు వెళ్తుంటారు. మరికొందరు పలు అవసరాల నిమిత్తం జోగిపేటకు వచ్చి సరుకులు కొనుగోలు చేసేవారు సైతం తమ వాహనాలను జోగిపేట బస్టాండులోని పార్కింగ్‌లో ఉంచి, తమ పనులు ముగియగానే వాటిని తీసుకొని వెళ్తుంటారు. గత నెలన్నరరోజులుగా బస్టాండులోని పార్కింగ్‌స్థలం గేటుకు తాళంవేసి ఉంటుండటంతో ఇక్కడకు రెగ్యులర్‌గా వచ్చి పార్కింగ్ చేసేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండు ఆవరణలో వాహనాలు నిలిపితే పోలీసులు జరిమానాలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త టెండర్ పూర్తయినా తెరుచుకోని పార్కింగ్...**
జోగిపేట బస్టాండులోని పార్కింగ్ గత సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్‌లోనే ముగియటంతో నూతన టెండర్లు ఆహ్వానించారు. ఇందులో పలువురు పాల్గొనగా విఘ్నేశ్‌జైస్వాల్ అనే వ్యక్తికి జోగిపేట ఆర్టీసి బస్టాండులో పార్కింగ్ టెండర్ దక్కింది. ఈప్రక్రియ అక్టోబరులోనే పూర్తయినప్పటికీ టెండర్ దక్కించుకున్న వ్యక్తి ఆరు నెలల మొత్తాన్ని ముందుగా ఆర్ఎం కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటికీ ఇఎండి రూ.25వేలు చెల్లించిందిపోగా మరో లక్షా నలభైవేల పైచిలుకు చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం చెల్లింపులోనే జాప్యం జరిగిందని, అందుకే అగ్రిమెంట్‌కాక అతనికి ఆర్టీసి పార్కింగ్‌ను అప్పగించటంలేనట్లు ఆర్టీసి అధికారుల ద్వారా తెలిసింది. దీంతో జోగిపేట బస్టాండ్‌లో పార్కింగ్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది.

## అరుదైన సంఘటన
## ఒకే ఈతలో రెండు ఆవుదూడలు



రెండు పిల్లలకు జన్మనిచ్చిన ఆవు దృశ్యం

**నారాయణఖేడ్, నవంబరు 26, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలం, చప్తాకే గ్రామంలో అరుదైనఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జంబ శేషికాంత్ ఆవు ఒకేసారి రెండు దూడలకు జన్మనివ్వడంతో గ్రామంలో ఆనందం నెలకొంది. సాధారణంగా ఆవులు ట్విన్స్‌కు జన్మనివ్వడం అత్యంత అరుదుకావడంతో ఈ వార్త గ్రామమంతా చర్చనీయాంశమైంది. బుధవారం తెల్లవారుఝామున ఆవు ప్రసవం జరుగగా, వరుసగా రెండు ఆరోగ్యమైనదూడలు పుట్టడం చూసి కుటుంబసభ్యులతోపాటు గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో శేషికాంత్ ఇంటికిచేరి దూడలను వీక్షించారు. స్థానిక పశువైద్యులు ఈఘటనను అరుదైనదిగా పేర్కొంటూ, దూడలకు ప్రత్యేక సంరక్షణ అవసరమని సూచించారు. రెండుదూడలు పుట్టడం రైతు కుటుంబానికి శుభసూచకంగా భావిస్తూ గ్రామస్థులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు...

**-పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం...**



బాదె చంద్రంను సన్మానిస్తున్న దృశ్యం

**రామాయంపేట, నవంబరు 26, ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ బాదే చంద్రం స్పష్టం చేశారు. పిఏసిఎస్ చైర్మన్‌గా ఆయన తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చంద్రం మాట్లాడుతూ, రామాయంపేట పిఏసిఎస్ పాలకవర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించకపోవడంతో, తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. పాలకవర్గం పదవీకాలాన్ని పొడిగించాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీచేసిందని, దీంతో తనతోపాటు పాలకవర్గం సభ్యులు ఈనెల 19న తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. ఇప్పటివరకు 1,20,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 60,000 క్వింటాళ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు. ఈకార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు నరేందర్, నగేష్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అందరికీ ఆదర్శం కావాలి

**-టేక్మాల్ ఎస్సై అరవింద్‌కుమార్**



టేక్మాల్‌లో జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన టేక్మాల్ యస్ఐ

**టేక్మాల్, నవంబరు 26, ప్రభాతవార్త:**
యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు. బుధవారం టేక్మాల్‌లో నూతనంగా ప్రారంభించిన ఫిట్నెస్ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అంటే ఫిట్నెస్ సెంటర్లకు వెళ్లాలని చెప్పారు. ఫిట్నెస్ సెంటర్ లో ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఎక్సర్సైజులు చేయవచ్చు అన్నారు. ఈ ఎక్సర్సైజ్ ల వలన బాడీ స్టిక్ గాను, మనశ్శాంతిగా ఉంటుందన్నారు. డ్రగ్స్ మద్యానికి అలవాటు కాకుండా, జీవితంలో పైకి రావాలంటే జిమ్ సెంటర్లకు వెళ్లాలని సూచించారు. పోలీసు, ఆర్మీ, నేవి, వంటి ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రభుత్వ కొలువుల్లో చేరేందుకు ఈ ఫిట్నెస్ సెంటర్లు బాగా ఉపయోగపడతాయి అన్నారు. జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి యువతకు ఆదర్శంగా నిలిచిన, బూర్ల నవీన్ ను ఆయన అభినందించారు. యువతను ఆదర్శవంతంగా తీర్చిదిండడం కోసం, నవీన్ ఈ మార్గాన్ని ఎంచుకోవడం యువత నవీన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. యువత తన జీవితాలను చెడు మార్గాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.